సంకెళ్లతో నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష

అంబేద్కర్ విగ్రహం వద్ద సంకెళ్లతో వామపక్ష పార్టీల నిరసన

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష చూపించారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల నాయకులు చేతికి సంకెళ్లతో వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగు గిరిజన విశ్వ విద్యాలయానికి నిధులు కేటాయించలేదన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రాజె క్టును మూలకు పడేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్ జ్యోతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండ సదాలక్ష్మి, జిల్లా సహా య కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, ముని గాల భిక్షపతి, కొట్టెపాక రవి, రాసమల్ల దీనా, బత్తిని సదానందం, మాలోత్ శంకర్‌నాయక్, సుదర్శన్, మెట్టు శ్యామ్, సుందర్‌రెడ్డి, రొంటాల రమేశ్, దేవా, కామెర వెంకటరమణ, గుంటి రాజేందర్, నిమ్మల మనోహర్, సీపీఎం జిల్లా నాయకులు ఎస్ వాసుదేవరెడ్డి, ఎం చుక్కయ్య, బొట్ల చక్రపాణి, వీరన్ననాయక్, జీ రాములు, సాంబయ్య, ఆర్ఎస్పీ నాయకుడు కే శివాజీ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి: కలెక్టర్

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం రాత్రి వంగరలోని డాక్టర్ పీవీ రంగారావు బాలి కల గురుకుల పాఠశాలలో బస చేశారు. వేకువజామున విద్యార్థులు చేస్తున్న యోగా, కరాటేను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్నాయని ఆందోళన చెందొద్దని, ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని చె ప్పారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్స్ పంపిణీ చేశారు. అంతకు ముందు విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. డీఈవో వాసంతి, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో వీరేశం, ప్రిన్సిపాల్ అఫ్రిన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

PUBLIC NOTICE

This is inform to the general public that my client Mohammed Muddassar Amer, S/o. Mohammed Raziuddin, aged about 34 years, Occupation: Private Employee, R/o. H.No. 2-7-186, Excise Colony, Subedari, Hanamkonda,TS(U), is an agreement holder and intending to purchase Open Plot no. 131, Admeasuring to 236.66 Sq. Yrds and 197.87 Sq. Mtrs, Out of Survey No. 999 of Madikonda Revenue (V) Hanamkonda Dist., Hereinafter referred to as 'SCHEDULED PROPERTY'. Having acquired the same by virtue of Registered Sale Deed vide Document No. 27221 of 2018, Dated: 31.12.2018, Registered at the office of S.R.O Warangal Is bounded by, East:Plot No. 118, West:30 Ft' Wide Road, North:Plot no. 132, South:Plot no. 130 from Dudipala Sravanthi, W/o. Dudipala Samba Reddy, aged about 41 years, Occupation: Housewife, R/o. H: No. 4-66, Mylaram (V), Shayampet Mandal, Mylaram, Warangal (U). Therefore, notice is hereby published call for objections from the general public with regard to the subject cited above, if anyone have any objection please inform to the below mentioned advocate within a week from the date of this publication with documentary proof if any.

SCHEDULE OF PROPERTY

ALL THAT THE PROPERTY Open Plot no. 131, admeasuring to 236.66 Sq. Yrds and 197.87 Sq. Mtrs, Out of Survey No. 999 of Madikonda Revenue (V) Hanamkonda Dist., Hereinafter referred to as 'SCHEDULED PROPERTY'. Having acquired the same by virtue of Registered Sale Deed vide Document No. 27221 of 2018, Dated: 31.12.2018, Registered at the office of S.R.O Warangal, the particulars of which are more vividly given in the schedule annexed hereto. BOUNDED AS FOLLOWS : East: Plot No. 118, West: 30 Ft' Wide Road, North: Plot no. 132, South: Plot no. 130.

Sd/- **MOHAMMED ABDUL HALEEM, CH. VENNELA, G. KALYANI**
Advocates & Associates, # 2-7-554, Excise Colony, Subedari, Hanamkonda, Dist. Cell: 98496-32452

ఓఎస్డీ మల్లారెడ్డిని తొలగించాలని వినతి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19: కాకతీయ యూనివర్సిటీలో ఇటీవల ఓఎస్డీగా నియమించిన ప్రొఫెసర్ మల్లారెడ్డిని వెంటనే తొలగించాలని బుధవారం వీసీ ప్రొఫెసర్ ప్రతాపరెడ్డికి విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. తొలగించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎస్‌డీఎల్‌సీఈ లో పీహెచ్‌డీ చేసిన వారిని కౌన్సిలర్లను నియమించాలని కోరారు. పరిశోధక విద్యార్థులకు స్క్రూటినీ చేసుకోవడానికి అవకాశం కల్పించాలని, పార్ట్‌టైం నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాల ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కేయూ ఇన్‌చార్జి డాక్టర్ వడ్డేపల్లి మధు, బీఆర్ఎస్వీ కేయూ ఇన్‌చార్జి జెట్టి రాజేందర్, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఆరూరి రంజిత్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
★I, **MUNDADA TARA** (New Name) previously called **TARAKUMARI MUNDADA** (Old Name), W/o **SRINIVAS MUNDADA** R/o H.No: 8-4-90, Sri Krishna Colony, Station Road, Warangal district,-506002, TG Solemnly declare.
NTW-17491

CHANGE OF NAME
★I, **GADE PADMA** (Old Name) H.No. 35-6-312, Vivek Nagar Colony, Gopalpur, Hanumakonda City & Dist-506009, T.G., Have changed my name from **GADE PADMA** to **GODE PADMA** (New Name) W/o **RACHARLA GANAPATHI** for all Purposes.
NTW-6556

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

CHANGE OF NAME
★I, **GARNEPALLI ALANA REDDY** (Old Name) H-NO.2-5-259/502, PJMR Iconia Apartment, Near Kakatiya Mahila College, Nakkalagutta, Hanumakonda city & Dist-506001, T.G, have Changed my name from **GARNEPALLI ALANA REDDY** TO **GARNEPALLI ALANA** (New Name) W/o **GARNEPALLI NARDEEP REDDY**. for all purposes
NTW-6557

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

స్మార్ట్‌సిటీ నిధులు వినియోగించుకోవాలి

- మార్చి నాటికి పూర్తిగా వాడుకోవాలి
- కేంద్ర హౌసింగ్ అఫైర్స్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా
- ఢిల్లీ నుంచి కమిషనర్‌తో వీడియో కాన్ఫరెన్స్

వరంగల్, ఫిబ్రవరి 19 : కేంద్ర ప్రభుత్వం కేటాయించిన స్మార్ట్‌సిటీ నిధులను పూర్తిగా వినియోగించుకోవాలని కేంద్ర హౌసింగ్ అఫైర్స్ శాఖ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా అన్నారు. దేశవ్యాప్తంగా ఎంపి కైన స్మార్ట్ సిటీ నగరాల కమిషనర్లతో ఆమె బుధవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్మార్ట్‌సిటీ నిధుల కేటాయింపు, వినియోగంపై సమీక్ష చేశారు. వరంగల్ క్యాంపు కార్యాలయం నుంచి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. సార్ట్‌సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆమె వివరించారు. ఈ సందర్భంగా రూపామిశ్రా మాట్లాడుతూ స్మార్ట్‌సిటీ నిధులను మార్చి నాటికి పూర్తిగా వినియోగించుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌ఈ ప్రవీణ్ చంద్ర, స్మార్ట్‌సిటీ పీఎంసీ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేయాలి: కమిషనర్

స్మార్ట్‌సిటీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం టీచర్ కాలనీ ఫేజ్ 1లో సీసీ రోడ్డు, వడ్డేపల్లి బండ్ అభివృద్ధి పనులు, పద్మాక్షి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్చి 31 నాటికి స్మార్ట్‌సిటీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో అప్పటిలోగా చేపట్టిన అభివృద్ధి పనులను వంద శాతం పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, డీఈ రవికిరణ్, ఆజ్మీరా శ్రీకాంత్, స్మార్ట్‌సిటీ ప్రతినిధులు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

స్మార్ట్‌సిటీ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులు

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకు కోసం కృషి చేయాలి

స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 పోటీల్లో నగరానికి మెరుగైన ర్యాంక్ వచ్చేలా కృషి చేయాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడమే లక్ష్యంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు నిర్వహించిన అవ గాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో భాగంగా కేంద్రప్రభుత్వం 54 లక్ష్యాలను సూచించిందన్నారు. వా టిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, రవీందర్, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, టీఎంసీ రమేశ్ పాల్గొన్నారు.

ట్రంప్ చర్యలపై నోరు మెదపని మోదీ

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19: అమెరికాలో భారతీయుల పట్ల డోనాల్డ్ ట్రంప్ దుశ్చర్యలపై నోరు మెదపని మోదీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మంగళవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ నర్సింహారావు మాట్లాడుతూ అమెరికాలో భారతీయులను అక్రమ వలసదారులంటూ బంధించి సరిహద్దులు దాటిస్తున్న ట్రంప్ దురాగతాలను ప్రజాస్వామికవాదులు, విద్యార్థులు, మేధావులు ఖండించాలన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు కావ్య, పీ అనూష, కేయూ కన్వీనర్ బాలు, నాయకులు శ్రీజ, సాధన, భానుప్రియ, హర్షిత, చందన, అంజు, కుమార్, ఉమేశ్, గణేశ్, వంశీ, యాదగిరి పాల్గొన్నారు.

కేయూ ఎదుట నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

కేజీబీవీని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

శాయంపేట, ఫిబ్రవరి 19: మండలంలోని మాందారిపేట శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, పరకాల ఆర్డీవో నారా యణ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠాలు ఏం చెబుతున్నారు?, ఎలా చదువుతున్నారో విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. డార్మెటరీలను పరిశీలించారు. కిచెన్‌ను, రోజు వారీగా బాలికలకు పెడుతున్న కూరగా యలు, నిత్యావసర సరుకులను తనిఖీ చేశారు. అనంతరం బాలికలతో కలిసి భోజనం చేశారు. అదేవిధంగా తహసీల్దార్ సత్యనారాయణ శాయంపేటలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకులాన్ని తనిఖీ చేశారు. వాటర్ సమస్య ఉందని చెప్పడంతో మిషన్‌భగీరథ డీఈతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ రేవతి ఉన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

మేయర్ సుధారాణి

వరంగల్, ఫిబ్రవరి 19 : వేసవి కాలంలో నగరంలో తాగునీటి ఎద్దడి రా కుండా పటిష్ట చర్యలు చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధ వారం ఆమె ధర్మసాగర్ రిజర్వాయర్‌ను సందర్శించి తాగు నీటి నిల్వలపై అడిగి తెలుసుకున్నారు. గ్రేటర్‌తో వేసవి కాలంలో తాగునీటి అవసరాలకు తగ్గట్టుగా నీటి నిల్వలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జూన్ వరకు నీటి నిల్వలను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఎలాంటి తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు.

ధర్మసాగర్ జలాశయంలోని నీటి నిల్వలను పరిశీలిస్తున్న మేయర్ గుండు సుధారాణి

అంగన్‌వాడీ చిన్నారుల సంక్షేమానికి కృషి

దామెర, ఫిబ్రవరి 19: మండలంలోని పులుకుర్తి, దామెర, లేదెళ్ల, సింగరాజుపల్లి, వెంకటాపురం గ్రామాల్లో గల అంగన్‌వాడీ సెంటర్లలో చదువుతున్న320 మంది పిల్లలకు మహిళా శిశుసంక్షేమశాఖకు చెందిన యూనిఫాంలను మండల సూపర్‌వైజర్ రాణి అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వాణి, శోభారాణి, కోమల, రజిత, వనజ, గౌరి, రమ, ఫాతిమ, పుష్పలీల పాల్గొన్నారు.

19 పాఠశాలలకు నిధులు మంజూరు: డీఈవో

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19: హనుమకొండ జిల్లాలోని 19 పాఠశాలలకు ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ పథకం కింద 13 పాఠశాలలకు రూ.20 వేల చొప్పున, ఆరు పాఠశాలలకు రూ.35 వేల చొప్పున నిధులు మంజూరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డీ వాసంతి తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దగ్గరలో ఉన్న ఉన్నత విద్యాసంస్థలతో అనుసంధానం చేస్తూ అక్కడి విద్యాసంసల్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చు కోవడానికి, అక్కడ చదువుతున్న వారితో భాగస్వామ్యం పెంచడానికి, విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడానికి రెండు విద్యాసంస్థలను అనుసంధానం చేయడమే పాఠశాల జంటీకరణ లేదా ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ అని అన్నారు.

మహిళలు, బాలికల సంక్షేమానికి కృషి చేయాలి

ఆత్మకూరు, ఫిబ్రవరి 19: మహిళలు, బాలికల సంక్షేమానికి అందరం కలిసి పనిచేయాలని పంచాయతీరాజ్ జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్, గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దాపురం గ్రా మస్థాయి కమ్యూనిటీ ఆధారిత సంఘాల నాయకులకు ఏర్పాటు చేసిన లింగాధా రిత హింస నివారణ, సహకరించే వ్యవస్థల రక్షణ చట్టాలపై శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళలు తమ నైపుణ్యాలు, విద్య మీద దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో సర్వోదయ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఇందిర, సఖీ వన్ స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ భారతి, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు రవీందర్ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల పాత్ర కీలకం..

వరంగల్, ఫిబ్రవరి 19 : పిల్లలు ఆన్‌లైన్ వేధింపుల బారిన పడకుండా ఉండడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని ఆదనపు డీసీపీ రవి అన్నారు. బుధవారం అసంత భవన్‌లో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 'ఆన్‌లైన్‌లో బాలలపై జరుగుతున్న లైంగిక దాడులు నిరోధించడంలో తల్లిదండ్రుల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పిల్లల పెంపకంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సరు. ప్రస్తుతం పిల్లలపై హింస అనేక రకాలుగా పెరిగిందని అన్నారు. దీనిని నిరోధించకుంటే పిల్లలు బాధితులుగా మారుతారని ఆయన అన్నారు. ఇంటర్నెట్ వినియోగంపై సరైన అవగాహన లేకపోవడం వల్ల కౌమార పిల్లలు వీటి బారిన పడుతు న్నారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ప్రేమగా వ్యవహరించాలని సూచించారు. సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన జరిగిన వర్క్‌షా పులో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, మై చాయిస్ ఫౌండేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ క్రాంతి, సామాజిక కార్యకర్తలు అనితారెడ్డి, డాక్టర్ పరికి సుధాకర్, భాస్కర్, అజయ్‌కుమార్, ఈసంపల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మాల్దీవుల దేశ బృందంతో సహకార సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి

ముల్కనూరును సందర్శించిన మాల్దీవుల బృందం

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19: సహకార రంగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం, మహిళా సహకార డెయిరీలను బుధవారం మాల్దీవులు దేశ బృందం సందర్శించింది. సహకార సంఘ కార్యక లాపాలు, మార్కెటింగ్, రైతుల సంక్షేమ పథకాలపై అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి వారికి వివరించారు. అక్కడి నుంచి డెయిరీకి వెళ్లిన సభ్యులు పాల ఉత్పత్తుల తయారీని పరిశీలించారు. మహిళలు పరస్పర సహకారంతో డెయిరీని నడిపించడం అభినందనీయమన్నారు. డెయిరీ నిర్వహణపై అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో సంఘం జనరల్ మేనేజర్లు మారుపాటి రాంరెడ్డి, మారుపాటి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

కేయూ తెలుగు విభాగాధిపతిగా లింగయ్య

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19: కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగాధిపతిగా మామిడి లింగయ్యను నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు లింగయ్యను అభినందించారు.

ఇన్‌చార్జి ఈవోగా అనిల్‌కుమార్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19: వేయి స్తంభాల దేవాలయ ఇన్‌చార్జి ఈవోగా అనిల్‌కుమార్ నియమితులయ్యారు. జిల్లా దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న అనిల్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

డీఎల్ఎస్‌లో మెగా వైద్య శిబిరం

కాజీపేట, ఫిబ్రవరి 19: కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని డీజిల్ లోకో షెడ్డులో కార్మికులకు రైల్వే పాలిక్లినిక్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సీనియర్ డీఎంఈ వెంకట్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రోహిణి దవాఖాన వైద్యులు కార్మికులకు బీపీ, షుగర్, శ్వాస, గుండె సంబంధిత తదితర రోగాలకు పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. రైల్వే సీనియర్ ఎంఎస్ నిరంజన్ రావు, ధీరజ్ కుమార్, నరేందర్ హిర్వాణి, ఉత్తమ్, ప్రవళిక తదితర వైద్యులతో పాటు సిబ్బంది కవిత, రమాదేవి, ప్రసాద్, మల్లేశ్ పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

వరంగల్/ఎల్కతుర్తి/కమలాపూర్/ఆత్మకూరు/హనుమకొండ చౌరస్తా/కాజీపేట, ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ జయంతిని బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్ బొంగు ఆశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీ నారాయణ బీఆర్ఎస్ నాయకులు కనకరాజు, కోటేశ్వర్‌రావు, బుద్దె వెంకన్న, రాముర్తి, రఘు, శ్రీనివాస్, అజయ్, రాజు, స్నేహిత్ తదితరులు పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీ మానవీయశాస్త్ర భవనంలో కేయూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు. కాజీపేట బాపూజీనగర్ చౌరస్తాలో హిందూవాహిని ఆధ్వర్యంలో శోభాయాత్ర, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎల్కతుర్తి, దామెర గ్రామాల్లో ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి జయంతి వేడుకలు నిర్వహించారు. కమలాపూర్‌లో ఆరె సంఘం మండలాధ్యక్షుడు కదం రాములు, రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆత్మకూ రు, కటాక్షపురం గ్రామాల్లో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ముదిరాజ్ సంఘం చైర్మన్ గుండెబోయిన భిక్షపతి పాల్గొన్నారు.

శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి నిర్మలాగీతాంబ

వచ్చే నెల 8న జాతీయ లోక్ అదాలత్

విజయవంతం చేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వీబీ నిర్మలా గీతాంబ పిలుపు

వరంగల్ లీగల్, ఫిబ్రవరి 19: జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నామని, విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలా గీతాంబ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా న్యాయ సేవా సదనం బిల్డింగ్‌లో మొదటగా ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ, బ్యాంకు అధికారులు, ఆ తర్వాత పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్, సివిల్, వివాహ/కుటుంబ తగాదా కేసులు, మోటర్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ తదితర కేసులు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంకు, చిట్ ఫండ్ అధికారులు కోర్టుల్లో పెండింగ్ ఉన్న కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని విజయవంతం చేయా లని కోరారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఎం సాయికుమార్, వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తీగల జీవన్ గౌడ్, పోలీస్ ఉన్నతాధికారులు షేక్ సలీమా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు మంత్రి సురేఖకు ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19: ఈనెల 25 నుంచి 1 వరకు జరిగే రుద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు (మహాశివరాత్రి ఉత్సవాలకు) రావాల్సిందిగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆహ్వాన పత్రికను ప్రధాన అర్చకుడు గంగు ఉపేందర్‌శర్మ అందజేశారు. శివాలయాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

పూర్వ విద్యార్థుల చేయూత

ఆత్మకూరు, ఫిబ్రవరి19: మండలంలోని అక్కంపేట పాఠశాలలో పదో తరగతి 1999– 2000 సంవత్సరంలో చదువుకున్న సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకున్న పూర్వ విద్యార్థులు బుధవారం ప్రస్తుత స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్, డ్రెస్సెస్‌ను బహూకరించారు. అంతేగాకుండ అటెండర్‌గా సేవ చేసిన సరస్వతికి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పా ఠశాల హెచ్ఎం, విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు మల్లికార్జున్, పీఈటీ రజిత, మాథ్స్ టీచర్ రమేశ్, పూర్వ విద్యార్థులు కొక్కరకొండ రాజు, అశోక్, గోపు మల్లేశం, గుర్రం వేణు, సిరిమిళ్ల రాజు, ముల్కరాజు, వాసరి కృష్ణప్రసాద్, అశోక్, భాస్కర్, రాధారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు అందజేసిన డ్రెస్సులతో విద్యార్థులు

22న ఎర్రగట్టు జాతర వేలం పాటలు

హసన్‌పర్తి, ఫిబ్రవరి 19: ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి జాతరలో నిర్వహించే వేలం పాటలు ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్ వెంకటేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు కొబ్బరి కాయలు, పూజా సామగ్రి, లడ్డూ, పులిహోర, ప్రసాదాలు విక్రయించేందుకు, అలాగే రంగుల రాట్నం నిర్వహించేందుకు ఒక్కొక్కరికి రూ.50వేలు, కొబ్బరి ముక్కలు పోగు చేసేందుకు రూ.10 వేలు చెల్లించి టెండర్ వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

విద్యార్థిని చితక బాదిన వార్డెన్‌పై కేసు

హసన్‌పర్తి, ఫిబ్రవరి 19: విద్యార్థిని చితక బాదిన వార్డెన్‌పై కేసు నమోదైంది. సీఐ చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం బండపల్లికి చెందిన ఆరే దేవేందర్ కుమారుడు చంద్రుడు మండలంలోని పెంబర్తి ఏకశిల ఈ–టెక్నోపాఠశాలలో 7వతరగతి చదువుతున్నాడు. మంగళవారం దేవేందర్ తన కుమారున్ని చూడడానికి పాఠశాలకు రాగా, వార్డెన్ సందీప్ కర్రతో కొట్టినట్లు చెప్పాడు. దీంతో దేవేందర్ మంగళవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు వార్డెన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెతిపారు.

రోడ్డు ప్రమాద ఘటనలో నిందితులకు జైలు

పరకాల, ఫిబ్రవరి 19: రోడ్డు ప్రమాద ఘటనలో ఇద్దరు నిందితులకు జైలు శిక్ష పడినట్లు సీఐ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. 2015లో పరకాలలోని భూపాలపల్లి రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదం ఘటన కేసులో కోర్టు కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డు సారంగపాణి సాక్షులను కోర్టులో హాజరుపరుచగా పీపీ అర్థకుమార్ వాదనలు వినిపించారు. కాగా తీర్పును అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శాలిని లింగం బుధవారం వెల్లడించినట్లు తెలిపారు. కేసులో ఏ1గా ఉన్న జయశంకర్ భూపాపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం నిజాంపల్లికి చెందిన కుంచాల లింగమూర్తికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 6 వేల జరిమానా, ఏ2గా ఉన్న హనుమకొండ జిల్లా రెడ్డి కాలనీకి చెందిన ఎస్డీ యాసిన్ పాషాకు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 6వేల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలి

శాయంపేట, ఫిబ్రవరి 19 : అసాంఘిక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జక్కుల పరమేశ్ అన్నారు. మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో పోలీస్ జాగృతి కళాబృందం ప్రదర్శన బుధవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై పరమేశ్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో సైబర్ క్రైమ్స్ పెరిగాయని, వాటి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓటీపీలను ఎవరికి చెప్పవద్దన్నారు. అనవసరమైన లింకులు ఓపెన్ చేయవద్దన్నారు. రోడ్డు భద్రత చర్యలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక చర్యల పట్ల డయల్ 100 ఉపయోగించుకోవాలని, సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత డ్రగ్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, గ్రామాల్లో వీటి సమాచారం తెలిస్తే పోలీసులకు అందించాలని సూచించారు.

ఉద్యమానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు

ధర్మసాగర్, ఫిబ్రవరి 19: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని జాతీయ పొలిట్ బ్యూరో మాజీ సభ్యుడు దయాకర్ మాదిగ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోంపెల్లి అన్వేష్ మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా దయాకర్ మాదిగ హాజరై మాట్లాడారు. త్వరలో లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి సిద్ధంగా ఉండాన్నారు. సమావేశంలో ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్, నాయకులు పుట్ట ప్రశాంత్, శంషొద్దీన్, మనోజ్, ప్రణయ్, రాజు, శంకర్, అబ్బాస్, నరేశ్, మహేశ్, స్వామి, అభిలాష్ పాల్గొన్నారు.

హిస్టరీలో హైమావతికి డాక్టరేట్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 19: కాకతీయ యూనివర్సిటీ హిస్టరీ విభాగంలో మట్టెడ హైమావతికి పరీక్షల నియంత్రణాధికారి కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు. 'పాపులర్ క్యూల్ట్స్ అండ్ బిలీఫ్ సిస్టమ్స్ డ్యూరింగ్ ది విజయనగరా పీరియడ్(1336 ఏడీ టు 1565 ఏడీ)' అనే అంశంపై ఆమె డాక్టర్ సదానందం వద్ద పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా హైమావతిని అధ్యాపకులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించారు.